'ఫైన్ ఆర్ట్స్'లో ప్రవేశాల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, మే 20: తంగళ్లపల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే రజిని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ బీఏ హానర్స్ ఫ్యాషన్ డిజైన్, బీఏ హానర్స్ ఇంటీరియర్ డిజైన్, బీఏ హానర్స్ ఫొటోగ్రఫీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినులు అర్హులన్నారు. విద్యార్హత పత్రాలతో ఈ నెల 30లోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం నంబర్‌ను (95020 82 958) సంప్రదించాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ వేముల మాధురి, W/o సందీప్, R/o. ప్రగతినగర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 35 మరియు 36 లోని కొంతభాగం, దీని యొక్క విస్తీర్ణం 139.50 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 850/B, H.No. 9-7-10, దగ్గర, శుక్కరావుపల్లి/గణేష్‌నగర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తన భాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-05-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్.సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పోతరపు నవత, D/o. పోతరపు నర్సయ్య, (W/o మచ్చ బ్రహ్మానందం), R/o. రవినగర్, ధర్మారావుపేట్ గ్రామం, ఘణ్‌పూర్ మండలం, భూపాల్‌పల్లి జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క విస్తీర్ణం 181.50 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 3/ఇ/1/1/1/1/1/2, H.No. 5-15/5/A, దగ్గర, SC కాలనీ, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-05-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్.సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
WANTED
★బుక్ పబ్లికేషన్‌లో పని చేయుటకు లేడీ టీచర్ ట్రైనర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రీ ప్రైమరీ/ ప్రైమరీ బోధన అనుభవం, జర్నీ ఇష్టం ఉండాలి. లాంగ్వేజ్ స్కిల్స్. M. 7382733795, Peddapalli, GDK.
NTW-14429
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- 'అమ్మ ఆదర్శ పాఠశాల' మరమ్మతులపై అధికారులతో సమీక్షా సమావేశం

కలెక్టరేట్, మే 20: అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ల్లో చేయాల్సిన మరమ్మతులపై కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసీ హాల్‌లో జిల్లాలోని ఈఈలు, ఎంపీడీఓలు, ఏఈలతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతులు ఏ మేరకు పూర్తయ్యాయో చర్చించారు. నాణ్యతతో నిర్మాణాలు చేయించాలని, ఎప్పటికప్పుడు పనులను పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో గడువులోగా పనులు పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈవో రమేశ్‌కుమార్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, డీపీవో వీరబుచ్చయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

'గ్రీవెన్స్ డే'తో సత్వర న్యాయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- బాధితుల నుంచి 16 ఫిర్యాదుల స్వీకరణ

జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే 20 (నమస్తే తెలంగాణ)/ తెలంగాణ చౌక్: బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 10నుంచి సాయంత్రం 3గంటల వరకు బాధితుల నుంచి 16 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూతగాదాలు, ఆస్తితగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిషారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గ్రీవెన్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

'దోస్తీ మీట్'ను సక్సెస్ చేయాలి

తెలంగాణ చౌక్, మే 20: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్-2024లో భాగంగా నిర్వహించే క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ప్రకటన ద్వారా సూచించారు. ఈ నెల 24 నుంచి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల యువతీ యువకులు వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

'విదేశీ విద్యా నిధి'కి ఆహ్వానం

కలెక్టరేట్, మే 20: విదేశాల్లో చదవాలనుకునే గిరిజన విద్యార్థులు ఉపకార వేతనం (20 24-25 సంవత్సరానికి) కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పీహెచ్‌డీ, పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లో చదువాలనుకునే గిరిజన విద్యార్థులకు కేంద్రం ద్వారా ఉపకార వేతనాలు అందిస్తున్నదని వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 31లోగా వెబ్‌సైట్‌లో (https://over seas.tribal.gov.in) దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'పద్మ' అవార్డులకు ఆహ్వానం

కలెక్టరేట్, మే 20: జాతీయస్థాయిలో పద్మ అవార్డులకు జిల్లాలోని చేనేత కార్మికు లు, అనుబంధ కార్మికులు దరఖాస్తులు చేసుకోవాలని జౌళీశాఖ సహాయ సంచాలకుడు సాగర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే పద్మ అవార్డుల కోసం నైపుణ్యం కలిగిన చేనేత, అనుబంధ కార్మికులు ఆన్‌లైన్‌లో (http //padmaawar ds.gov.in) ఈ నెల 25లోగా నమోదు చేసుకోవాలని కోరారు. సదరు దరఖాస్తును సహాయ సంచాలకులు, చేనేత, జౌళిశాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళిశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, మే 20: బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభను చూపారని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో పీ మాధవ్, బీ రాము, పీ దనావర్శ 30వేల లోపు ర్యాంకులు సాధించగా, ఫార్మసీ విభాగంలో జే సుప్రియ, బీ ఆకాశ్ 15వేల లోపు ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభను చూపిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎల్లారెడ్డిపేట, మే 20: ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని జూనియర్ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం వారు పలు గ్రామాల్లో పర్యటించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల వద్దకు వెళ్లి కళాశాలలో అడ్మిషన్ల కోసం అవగాహన కల్పించారు. కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేని పరశురాములు, విష్ణు, తదితరులు ఉన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

కోనరావుపేట, మే 20: మండల కేంద్రంతోపాటు కొలనూర్, నిజామాబాద్, మంగళ్లపల్లి గ్రామాల్లో రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో వెంకట్రాపమ్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

ఇల్లంతకుంట, మే 20: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తలించామని ఇన్‌చార్జి డీఎస్పీ నాగేంద్రాచారి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన ర్యాగటి మల్లయ్య 2018లో గ్రామానికి చెందిన కొత్త లింగారెడ్డి, బొల్లం రాము, దారం శ్రీనివాస్‌రెడ్డి, తిప్పరవేణి చంద్రశేఖర్ అనే నలుగురిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌కు చెందిన కారునాథం శివకృష్ణకు సిరిసిల్లలో పరిచయం చేశాడు. తనకు కొంత డబ్బు ఇస్తే ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని శివకృష్ణ వారిని నమ్మించాడు. ఈ క్రమంలో వారి నుంచి ₹6.50లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకపోగా, తీసుకున్న నగదును శివకృష్ణ తిరిగి ఇవ్వకపోవడంతో మోసపోయామని బాధితులు తెలుసుకున్నారు. ఈ మేరకు ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. సోమవారం ఇల్లంతకుంట బస్టాండ్ వద్ద శివకృష్ణను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. ఇక్కడ సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ రాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

పల్లెలను శుభ్రంగా ఉంచాలి

బోయినపల్లి, మే 20: పల్లెలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి డీపీవో వీరబుచ్చయ్య సూచించారు. పల్లె ప్రగతిలో భాగంగా దేశాయిపల్లి, బోయినపల్లిలో చేసిన పనులను సోమవారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలన్నారు. కార్యదర్శులు నిత్య గ్రామంలో పర్యటించి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయించాలని సూ చించారు. నర్సరీల నిర్వహణ సక్రమంగా చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీవో గంగాతిలక్, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు

కోనరావుపేట, మే 20: కనగర్తిలోని మూలవాగులో ఇసుక రీచ్‌లో అనుమతితో నడుస్తున్న ఇసుక ట్రాక్టర్లను రైతు లు అడ్డుకున్నా రు. ఇసుక తీయడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, బోర్లు ఎండిపోతున్నాయని వారు వాపోయారు. ఇక్కడి నుంచి ఇసుక తరలిస్తే ధర్నా చేస్తామన్నారు. ఆర్ఐ రాజశేఖర్ అక్కడికి చేరుకుని రైతుల తో మాట్లాడారు. ఎలాంటి అభ్యంతరం ఉంటే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వేములవాడ రూరల్, మే 20: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం పేర్కొన్నారు. వేములవాడ మండలం మారుపాకలో యువతకు సోమవారం ఆయన వాలీబాల్ కిట్ అందజేశారు. ఇక్కడ ప్రభాకర్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేట, మే 20: యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించగా, సీఐ ప్రారంభించారు. ఇక్కడ ఎస్ఐ ఆంజనేయులు, నాయకులు మిర్యాలకర్ బాలాజీ, రాంచంద్రం, తదితరులు ఉన్నారు.

చందుర్తి, మే 20: మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ ప్రారంభించారు. రెండు రోజులపాటు నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన రెండు జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- బాధిత కుటుంబాలకు చల్మెడ లక్ష్మీనరసింహారావు భరోసా

కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, మే 20: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు భరోసానిచ్చా రు. వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పాముల పర్శయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బాధిత కుటుంబానికి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం అందజేశారు. అలాగే సీనియర్ కార్యకర్త వంకాయల గట్టయ్య ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకోగా, ఆయనను పరామర్శించారు. ఇక్కడ జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీ ఆర్సీరావు, సీనియర్ నాయకులు వెంకటరమణారావు, హరికృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, శ్రీనివాస్, రవి, అరుణ్, మహేశ్, శ్రీకాంత్, పరశురాములు, శ్రీనివాస్ ఉన్నారు.

పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, మే 20: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, కోడెమొక్కు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు క్యూలో గంటల తరబడి నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్జిత సేవల ద్వారా సుమారు ₹34లక్షల ఆదాయం సమకూరగా, రాజన్నను 50వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు వెల్లడించారు. అనుబంధ దేవాలయాల్లో కూడా భక్తుల రద్దీ నెలకొన్నది.

స్వామివారి దర్శనం కోసం క్యూలో బారులు తీరిన భక్తులు

'స్కిల్ ఇండియా'లో ప్రతిభ

వేములవాడ, మే 20: పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని నేరెళ్ల అశ్విని జాతీయ స్థాయిలో స్కిల్ ఇండియాలో ప్రతిభ చూపిందని ప్రిన్సిపాల్ పద్మజ తెలిపారు. హోటల్ రిసెప్షన్ విభాగంలో బెంగళూరు, ఢిల్లీలో నిర్వహించిన స్కిల్ ఇండియా-2024లో అశ్విని పాల్గొని ప్రతిభను చాటి నాలుగో స్థానంలో నిలిచి మెడల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు సాధించిందని తెలిపారు. అశ్వినిని ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ శ్యామ ల, అధ్యాపకులు అభినందించారు.

యూనిఫామ్‌లు అందించాలి

ముస్తాబాద్ మే 20: మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో స్కూల్ యూనిఫామ్‌లు అందించాలని ఏపీఎం దేవరాజు కోరారు. ముస్తాబాద్ సెక్టార్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇక్కడ సీసీలు లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, శిక్షణ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కల్యాణం.. కమనీయం

చందుర్తి, మే 20: రామారావుపల్లెలోని బీరప్ప ఆలయంలో శ్రీ కామరాతి సమేత బీరప్ప కల్యాణమహోత్సవాన్ని నేత్రర్వంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, నేతలు కమలాకర్‌రావు, ఆనందం, పెద్దిగారి మహేశ్, మల్లేశం, జువ్వాడి శేఖర్‌రావు, శ్రీరాముల శ్రీనివాస్, రవి, మహేందర్, రామరాజు, నరేశ్ ఉన్నారు.

కోనరావుపేట, మే 20: సుద్దాలలో బీరప్ప ఉత్సవాలకు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ఇక్కడ ఎంపీటీసీ మమత, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ కాశవేని మహేశ్‌యాదవ్, నాయకులు ఉన్నారు.

చందుర్తి, మే20: తిమ్మాపూర్‌లోని హనుమాన్ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలి

- ఎంపీపీ గంగం స్వరూపారాణి
- పార్టీ శ్రేణులతో కలిసి కొనుగోలు కేంద్రాల పరిశీలన

రుద్రంగి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, నాయకులు

రుద్రంగి, మే 20: అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఆమె పరిశీలించి, మాట్లాడారు. నెల రోజుల క్రితమే రైతులు ధాన్యాన్ని నిల్వ చేశారని, మ్యాచర్ వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి తడిచి మొలకలు వచ్చాయని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనాలని, క్వింటాల్‌కు ₹500 బోనస్, ₹2లక్షల రుణమాఫీ, ₹15వేల పెట్టుబడి సాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, చెప్యాల సంజీవ్, కంటె రెడ్డి, చెప్యాల గణేశ్, తలారి నర్సయ్య, దుబ్బ రవి, బాబా, కాదాసు లక్ష్మణ్, బోయిని చంద్రయ్య, ఉప్పులూటి గణేశ్, పూదరి శ్రీనివాస్, అజయ్, నరేశ్, వెంకటి ఉన్నారు.

వడ్లు కొనాలని వినతి..

వేములాడ/రుద్రంగి/కోనరావుపేట/ముస్తాబాద్, మే 20: అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే రుద్రంగి మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీలతకు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాంద్యడాపు వెంకటేశ్ ఆధ్వర్యంలో, కోనరావుపేటలోని తహసీల్ కార్యాయంలో ఆర్ఐ రజినికి, ముస్తాబాద్‌లో మండలాధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అమ్మమ్మ ఇంటికొచ్చి వెళ్తుండగా..

- కొలనూర్‌లో వ్యాన్ ఢీకొని మహిళకు గాయాలు
- దవాఖానలో చికిత్సపొందుతూ మృతి

కోనరావుపేట, మే 20: అమ్మమ్మ ఇంటికొచ్చి ఆటోలో తిరిగివెళ్తుండగా వ్యాన్ ఢీకొని మనుమరాలు తీవ్రంగా గాయపడింది. కుటుంబసభ్యులు దవాఖానకు తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం రంగారావుపల్లికి చెందిన సంధ్యవేణి రేణుక(28) తన తల్లిగారి ఊరు తంగళ్లపల్లి మండలం రగుడు గ్రామానికి ఆదివారం వచ్చింది. అక్కడి నుంచి మధ్యాహ్నం కోనరావుపేట మండలం శివంగాళపల్లిలో ఉంటున్న అమ్మమ్మ వద్దకు వెళ్లింది. సాయంత్రంలో వేళలో రంగారావుపల్లికి ఆటోలో తిరుగుపయనమైంది. ఈ క్రమంలో కొలనూర్‌కు చేరుకోగానే ఆటోను వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రేణుకను స్థానికులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లగా, చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందింది. రేణుక సోదరుడు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

'ఈ సెట్'లో ఫలితాల్లో విద్యార్థుల సత్తా

వేములవాడ రూరల్, మే 20: ఈ సెట్ -2024 ఫలితాల్లో అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బీటెక్ రెండో సంవత్సరంలో లాటరాల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఈసెట్-2024 ఫలితాల్లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పోతరవేని శివకుమార్ 5వ ర్యాంక్, ఎలక్ట్రికల్ విభాగంలో కోడిముంజ మునిసాయి 16వ ర్యాంక్, నల్ల గోపి 17వ ర్యాంక్, సివిల్ విభాగంలో రాపెల్లి రాజ్‌కుమార్ 34ర్యాంకు సాధించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించార